# రూ.1759 కోట్ల అభివృద్ధి పనులు :ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** తాను ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు 18 నెలల్లోనే రూ.1759 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో ఒకేరోజు 23 కోట్ల 22 లక్షల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పనుల జాతర కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాలు, గ్రామపంచాయతీ నూతన భవనాల ప్రారంభలు, రహదారుల ఇబ్బందులు తొలగించేందుకు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాల, హెల్త్ సెంటర్లు, పాఠశాల భవనాలను ప్రారంభాలు చేపట్టామని తెలిపారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి కేవలం, పేపర్లకు పరిమితమై భూతద్దంలోనే కనిపించిందన్నారు. నేటి ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన అభివృద్ధి పనుల జాతర కొనసాగుతుందని వివరించారు. రానున్న కాలంలో వనపర్తి నియోజకవర్గాన్ని విద్యాపరంగా, క్రీడలపరంగా, వైద్యం పరంగా, మహిళలకు స్వయం ఉపాధిపరంగా, ప్రతి రంగంలోనూ అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం, ఖిల్లా గణపురం మండలం, వనపర్తి మండలం, వనపర్తి పట్టణం, గోపాల్‌పేట మండలం, రేవల్లి మండలం, గేదెల మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనను ప్రారంభోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పనుల జాతర కార్యక్రమంలో శంకుస్థాపనలు చేస్తున్న ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

## మెనూ పాటించాలి

- పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
- అపరిశుభ్రతపై , మెనూ పాటించని ఏజెన్సీ నిర్వాహకులపై ఆగ్రహం
- గతేడాదిలా వందశాతం మార్కులు సాధించాలి

**ఊట్కూర్, ఆగస్టు 22 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండల కేంద్రంలోని పెద్ద జట్రం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పక్కనే ఒక చిన్న రేకుల షెడ్ లో మధ్యాహ్న భోజనానికి వంట వండుతుండటం చూసి అసహనం వ్యక్తం చేశారు. వంట గది అపరిశుభ్రంగా ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో దాదాపు 300 మంది విద్యార్థులు ఉన్నారని వారికి ఇంత చిన్న షెడ్డులో అపరిశుభ్రత మధ్య వంట వండటం ఏమిటని పాఠశాల హెచ్ ఎంను నిలదీశారు. వెంటనే వంట గదితో పాటు పాఠశాల ఆవరణను శుభ్రం చేయించాలని సూచించారు. మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని తెలుసుకున్న కలెక్టర్ ఏజెన్సీ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజూ తప్పనిసరిగా మోను ప్రకారమే మధ్యాహ్న భోజనం వండి విద్యార్థులకు అందించాలన్నారు. అయితే పాఠశాల ముందు భాగం, వంట గది స్థలం ప్రైవేటు వ్యక్తులకు చెందినదని, వివాదంలో ఉందని హెచ్ఎం కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అక్కడే ఉన్న గ్రామ పెద్ద ఒకరు ఆ స్థలాన్ని సదరు స్థల యజమాని పాఠశాలకు ఇచ్చేందుకు అనుకూలంగా ఉన్నారని కలెక్టర్‌కు తెలపడంతో ఆసర్వే నంబర్ వివరాలను ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పాఠశాలలోని ఏడో తరగతి గదిలోకి వెళ్లిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ప్రత్యేక తరగతులకు అందరూ తప్పక హాజరు కావాలన్నారు. గతేడాది సాధించిన వందశాతం ఫలితాలను ఈ సారి కూడా సాధించాలని కలెక్టర్ సూచించారు.

## ఎద్దు ఏడ్చిన ఎవసం... రైతు ఏడ్చిన రాజ్యం

# బాగుపడదు

- యూరియా కొరతతో రైతన్న ఇబ్బందులు
- మర్రి రాకతో గులాబీ శ్రేణుల జోష్
- కార్యకర్తలకు అండగా ఉంటా
- అచ్చంపేట బిఆర్ఎస్ ఇన్‌చార్జి, నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**వంగూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త:** ఆరుగాలం చెమటోడ్చి వ్యవసాయాన్ని నమ్ముకొని పంటలను సాగు చేస్తూ జీవనం కొనసాగిస్తు రైతన్నకు భూమిని సాగు చేసి పంటను పండించేందుకు తోడుంటున్న ఎద్దు ఏడ్చిన ఎవసం... పంట సాగు కోసం ప్రభుత్వం అందించే ఎరువులు విత్తనాలు సకాలంలో అందించకపోవడంతో రైతన్న కంఠ కన్నీటిని పెట్టించిన రాజ్యం ఎప్పటికీ బాగుపడదని అచ్చంపేట బిఆర్ఎస్ ఇన్‌చార్జి, నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గంలోని హాజీపూర్ గ్రామంలో ఉన్న ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మండల బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి అచ్చంపేట బిఆర్ఎస్ ఇన్‌చార్జి, నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో ఎరువులు విత్తనాలను అందించి రైతే దేశానికి వెన్నెముక అనే విధంగా రైతులకు అండగా నిలిచి రైతు రాజ్యంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కిందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు యూరియా కోసం పడిగాపులు కావాల్సిన పరిస్థితి నెలకొందని రైతులకు వ్యవసాయ సాగుకు సరిపడా యూరియాను సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి విమర్శించారు. బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ఏ ఒక్క రోజు కూడా రైతన్న ఎరువుల కోసం రోడ్డు ఎక్కిన దాఖలాలు లేవని 20 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రతినిత్యం రైతన్నలు ఎరువుల కోసం ఇబ్బందులు పడుతూనే ఉన్నారని ఆయన అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ నమ్మిన సిద్ధాంతం కోసం కేసీఆర్ చూపిన బాటలో నడుస్తూ రాష్ట్ర అధిష్టానానికే అచ్చంపేట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదర్శంగా నిలవడం ఆదర్శనీయమని ఆయన కొనియాడారు. టిఆర్ఎస్ ప్రతి కార్యకర్తకు ఏ కష్టం వచ్చిన అన్నల అండగా ఉండి ఆదుకుంటానని మర్రి హామీ ఇచ్చారు. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపి పార్టీలో చేరడంతో నల్లమల ప్రాంత బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చెందుతున్న – మిగతా4లో..



స్పిరిచ్యువల్ రిట్రీట్ ప్రాజెక్ట్‌ను పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

## రూ.3.60 కోట్లతో చెంచు మ్యూజియం

- ఈగలపెంటలో పర్యాటక అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- అచ్చంపేటను అభివృద్ధి పర్చడమే లక్ష్యం
- మంత్రి జూపల్లి కృష్ణారావు

**అచ్చంపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త:** సోమశిల, నల్లమల, అమరగిరి, ఐలాండ్, ఈగలపెంట ప్రాంతాల్లో వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ ప్రాజెక్ట్‌లో భాగంగా రూ.20 కోట్ల అంచనా వ్యయంతో ఈగలపెంట వద్ద చేపట్టనున్న పర్యాటక అభివృద్ధి పనులకు శుక్రవారం మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ, పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డిలతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణరావు మాట్లాడుతూ చెంచు మ్యూజియం నిర్మాణానికి – రూ.3.60కోట్లతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పునరుద్ధరణ సివిల్ పనులు, నీటి సరఫరా, శానిటరీ, ఎలక్ట్రికల్ సదుపాయాలు ఉంటాయన్నారు. ఈగలపెంట అరైవల్ జోన్ ప్రోమెనేడ్ –రూ.8.36కోట్లతో ప్రోమెనేడ్ అభివృద్ధి, పార్కింగ్ ఏరియా, వర్షపు షెల్టర్లు, డ్రైవర్ వెయిటింగ్ ఏరియా, టాయిలెట్లు, నీటిసరఫరా, శానిటరీ, డ్రైనేజ్‌పనులు, ఎలక్ట్రికల్ పనులు, ల్యాండ స్కేప్, ఫుడ్ కియోస్కులు, గాల్ఫ్ కార్టులు, బయోడైజెస్టర్, ఇన్ఫర్మేషన్ కియోస్క్, సిగ్నేజ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈగలపెంట రివర్ క్రూయిజ్ నోడ్ – రూ.7.69కోట్లు, రూఫ్‌టాప్ కేఫే, డెక్, నీటి సరఫరా, శానిటరీ, ఎలక్ట్రికల్ పనులు, ల్యాండ్‌స్కేప్ పనులు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. అంతకు ముందు మున్ననూరు గ్రామంలో మంత్రులకు ఎమ్మెల్యే వంశీకృష్ణ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో ఆయా నాయకులు పాల్గొన్నారు.



క్లాప్ కొడుతున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

## స్టార్ట్ కెమెరా.. యాక్షన్..

- జడ్చర్లలో అవంతిక 2 చిత్రం షూటింగ్..
- క్లాప్ కొట్టి ప్రారంభించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, ఆగస్టు 22 ప్రభాతవార్త :** వర్ధమాన దర్శకులు శ్రీరాజ్ భల్లా స్వయంగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న అవంతిక 2 చిత్రం లాంచ రంగా శుక్రవారం జడ్చర్లలో ప్రారంభమైంది. స్థానిక బాదేపల్లి రంగ నాయక స్వామి గుట్టపై పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. హీరో శ్రీరాజ్ భల్లా, హీరోయిన్ గీతాంజలిపై చిత్రీకరించే సన్నివేశానికి మాజీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డా. లక్ష్మారెడ్డి తొలిక్లాప్ – మిగతా4లో..

## ఉపాధి కల్పనతో గ్రామీణాభివృద్ధి సాధ్యం

- దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)
- రు.4,5 కోట్లతో కరివెన బీటీ రోడ్డుకు శంకుస్థాపన
- భూత్పూర్ ఎంపీడీఓ కార్యాలయంలో 19 మంది లబ్ధిదారులకు పథకాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్



కరివెన బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి

**భూత్పూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** గ్రామాల్లో యువతకు స్వయం ఉపాధిని కల్పించినప్పుడే గ్రామీణాభివృద్ధి సాధ్యమౌతుందని దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) అన్నారు. శుక్రవారం భూత్పూర్ ఎంపీడీఓ కార్యాలయంలో 19మంది లబ్ధిదారులకు స్వయం ఉపాధి పథకం కింద యూనిట్లను పంపిణీ చేశారు. ఇందులో 15మందికి పశువుల పెంపకానికి సంబంధించి యూనిట్ల పంపిణీ, ఇద్దరికి గొర్రెల పెంపకం, మరో ఇద్దరికి కోళ్ల పెంపకం యూనిట్లను ఎమ్మెల్యే జీఎంఆర్ పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వయం ఉపాధి కల్పనలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర నిరుద్యోగులకు ఓ మైలు రాయిగా నిలుస్తుందన్నారు. యువత స్వయం ఉపాధితో జీవితంలో పురోగతిని సాధిస్తారన్నారు.

**లంబడికుంటతండా–కరివెన బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన**

నాలుగున్నర కోట్ల వ్యయంతో నాగర్‌కర్నూల్ మెయిన్ రోడ్డు నుంచి లంబడికుంట, చౌలతండాల మీదుగు కరివెన వరకు నిర్మించే బీటీ రొడ్డు పనులకు ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ దశాబ్ధాల పాటు లంబడి కుంట, చౌలతండావాసులకు బీటి రొడ్డులేక పలు అవస్థలు పడ్డారని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో భూత్పూర్ మండలంలో అభివృద్ధి పడకేసిందని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలనలో – మిగతా4లో..



వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

## ఇది దవాఖానా నా..?

- జడ్చర్ల మండలం గంగాపూర్ పి.హెచ్.సిని తనిఖీ చేసిన కలెక్టర్..
- ఆసుపత్రి నిర్వహణ, ఆవరణలో అపరిశుభ్రత పట్ల ఆగ్రహం

**జడ్చర్ల, ఆగస్టు 22, ప్రభాతవార్త:** పి.హెచ్.సి వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటు లో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జడ్చర్ల మండలం గంగాపూర్ పి హెచ్.సి ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పి.హెచ్.సి ఆవరణలో వర్షానికి విరిగిపోయిన చెట్టు అలాగే ఉండడం , బయట చెత్తాచెదారం పడి ఉండి చూసి పి.హెచ్.సి లోపల పరిశుభ్రత లేకపోవడం గమనించి కలెక్టర్ సంబధిత వైద్య సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పి.హెచ్.సి. నిర్వహణ బాగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు వైద్యులు, సిబ్బంది పని తీరు మెరుగు పరచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. పి.హెచ్. సి ఆవరణ, గదులు, పరిశుభ్రంగా ఉండేలా చర్యలు – మిగతా4లో..

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### పనుల జాతర కార్యక్రమంలో శంకుస్థాపనలు చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే

**గద్వాల టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** గ్రామల అభివృద్దే ముఖ్య ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర 2025 కార్యక్రమంలో భాగంగా గద్వాల మండలం, జిల్లెడ బండ తండాలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణపు పనులకు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కలసి శంకుస్థాపన చేశారు. శుక్రవారం పనుల జాతర2025 కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద గత సంవత్సరం 13 కోట్ల రూపాయలతో గద్వాల నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈసంవత్సరం కూడా వందరోజుల పని దినాలు కల్పించి కొత్త పనులను చేపట్టనున్నట్లు తెలియజేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఉపాధి కోసం వలసలు వెళ్లకుండా జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద పని కల్పించనున్నట్లు తెలిపారు. గ్రామంలో 900 మంది ఉన్నారని, గ్రామానికి అవసరమైన సిసి రోడ్లు, మరుగుదొడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి కేంద్రాలలు, గ్రామానికి అవసరమైన ఇతర మోలిక వసతులను కల్పించడం జరుగుతుందన్నారు. 20 లక్షల రూపాయలతో గ్రామంలో కొత్తగా గ్రామ పంచాయతీ భవనాలు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో మురికి కాలువలు, ఇంకుడు గుంతలు నిర్మించి మురికి నీరు నిలవకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పనుల జాతరలో భాగంగా జిల్లాలో ఈ సంవత్సరం కొత్తగా 2 వేల కోట్లతో పనులను చేపట్టడం జరుగుతుందనీ, ఇందుకు గాను ఇప్పటికే మూడు వేల పనులను గుర్తించడం జరిగిందని, ఈ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

పనులన్నింటిని మార్చి నెల వరకు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రజలు తమకు పని కావాలంటే సంబంధిత కార్యదర్శిని సంప్రదించాలని, ఎవరు కూడా ఉపాధి కోసం వలసలు వెళ్ళవద్దని కోరారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాలలో అన్ని సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరచుకోవడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాలలో అవసరమైన సిసి రోడ్లు, మురికి కాలువలు, ఇందిరమ్మ ఇండ్లు తదితర మోలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ఒక ఇంకుడు గుంతకు 7000 రూపాయలు అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఇంకా రేషన్ కార్డులో అందనివారు దరహస్తు చేసుకుంటె కొత్త కార్డులు మంజూరు చేస్తామన్నారు. త్వరలోనే గ్రామానికి రేషన్ డీలర్ ను నియమించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఎంపీడీవో ఉమాదేవి, పంచాయతీరాజ్ డిఈ కబీర్ దాస్, ఏఈ బషీర్, గ్రామ కార్యదర్శి కవిత, మహిళా సంఘం అధ్యక్షురాలు జ్యోతి, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర 2025 కార్యక్రమంలో భాగంగా గద్వాల మండలం, జిల్లెడ బండ తండాలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణపు పనులకు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కలసి శంకుస్థాపన చేశారు. శుక్రవారం పనుల జాతర2025 కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద గత సంవత్సరం 13 కోట్ల రూపాయలతో గద్వాల నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం కూడా వందరోజుల పని దినాలు కల్పించి కొత్త పనులను చేపట్టనున్నట్లు తెలియజేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఉపాధి కోసం వలసలు వెళ్లకుండా జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద పని కల్పించనున్నట్లు తెలిపారు. గ్రామంలో 900 మంది ఉన్నారని, గ్రామానికి అవసరమైన సిసి రోడ్లు, మరుగుదొడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి కేంద్రాలలు, గ్రామానికి అవసరమైన ఇతర మోలిక వసతులను కల్పించడం జరుగుతుందన్నారు. 20 లక్షల రూపాయలతో గ్రామంలో కొత్తగా గ్రామ పంచాయతీ భవనాలు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని అన్నారు. ఇట్టి భవనాన్ని వచ్చే మార్చ్ మాసంతం వరకు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో మురికి కాలువలు, ఇంకుడు గుంతలు నిర్మించి మురికి నీరు నిలవకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామాలలో పారిశుధ్యం పనులు చేపట్టి దోమలు సీజనల్ వ్యాధులు ప్రభలకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పనుల జాతరలో భాగంగా జిల్లాలో ఈ సంవత్సరం కొత్తగా 2 వేల కోట్లతో పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను ఇప్పటికే మూడు వేల పనులను గుర్తించడం జరిగిందని, ఈ పనులన్నింటిని మార్చి మా సొంతం వరకు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రజలు తమకు పని కావాలంటే – మిగతా4లో..

## గణేష్ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌గర్ బ్యూరో, ఆగస్టు 22 ప్రభాతవార్త:** గణేష్ చవితి ఉత్సవాలను శాంతియుతంగా వైభవంగా నిర్వహించుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మహబూబ్ నగర్ నగరం లోని గణేష్ భవన్ లో గణేష్ ఉత్సవ సమితి మరియు గణేష్ మండపాల నిర్వాహకులతో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు ఆయన గణేష్ భవన్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో ధార్మిక కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఇంటిల్లిపాదిని ఈ వినాయక చవితి నవరాత్రుల్లో భాగం చేయాలని చెప్పారు. మహిళల చేత లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం, చిన్నారుల చేత హనుమత్ చాలిసా – మిగతా4లో..

## 45 కోట్ల రూపాయలతో

# ఏటీసీని మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ

**దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్**



**దేవరకద్ర,ఆగస్టు 22 ప్రభాతవార్త:** ఇచ్చిన మాట మేరకు విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్న విద్యావేత్త ప్రపంచస్థాయి టెక్నాలజీతో తెలంగాణ రాష్ట్రం లో ప్రారంభమవుతున్న ఏటీసీని దేవరకద్ర నియోజకవర్గానికి మంజూరు చేయించి, చిన్న చింతకుంట మండలం, పల్లమర్రి గ్రామము వద్ద 45 కోట్ల రూపాయలతో ఏటీసీని మంజూరు చేస్తూ, ఉత్తర్వులు జారీచేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. ఈప్రాంతంలో బడుగు బలహీనవర్గాలు విద్యలో ముందుండాలని విద్యార్థులకు ఇప్పుడున్న పారిశ్రామ అవసరాలకు తగ్గ పరిజ్ఞానాలను ఏఐ టెక్నాలజీని యువతకు నేర్పితేనే వారికి ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయనే లక్ష్యంతో అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్‌ని అందుబాటులోకి తెచ్చిన నేటి విద్యార్థుల ఆశాజ్యోతి, ప్రముఖ న్యాయవాది, విద్యావేత్త, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, అలుపెరుగని నాయకుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. అదేవిధంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గ్రామాలను పర్యటిస్తూ, కంటికి కునుకు లేకుండా ఇటు ప్రజలను కాపాడుతూ, అటు దేవరకద్రను అభివృద్ధి బాటలో నడుపుతున్న దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డికి, దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కుమ్మరి బుచ్చన్న, గోపన్‌పల్లి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుపేదల కోసం కాంగ్రెస్

# ప్రభుత్వం పని చేస్తుంది : వనపర్తి ఎమ్మెల్యే



మండల కేంద్రంలో గంగపుత్ర సామూహిక భవనానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

**ఖిల్లా గణపురం ఆగస్టు 22, ప్రభాతవార్త:** నిరుపేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సల్కలాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో కొత్తగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని పనుల జాతరలో భాగంగా ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రేషన్ కార్డుల కోసం 10 ఏళ్లపాటు నిరుపేదలను ఇబ్బందులకు గురిచేసిందని తమ ప్రభుత్వం అర్హులైన వారందరికీ కార్డులు మంజూరు చేస్తుందన్నారు. అనంతరం పంచాయతీ సెక్రెటరీ లియాకత్‌తోపాటు పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సన్మానించి దుస్తులు అందజేశారు. మండల కేంద్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు కోట్ల 95 లక్షలతో మంజూరు చేసిన ఘనపురం మహబూబ్నగర్ ప్రధాన రహదారిపై ఉన్న బ్రిడ్జిని ప్రారంభించారు. మండల కేంద్రంలో దస్తగిరిలో గంగపుత్రుల కోసం ఎంపీ మల్లురవి నిధుల నుండి 45 లక్షలతో కమ్యూనిటీ భవ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి విజయ్ కుమార్ మాజీ ఎంపిటిసి విజయలక్ష్మి ౖ, శ్యాంసుందర్, రామకృష్ణారెడ్డి ,సాయి చరణ్ రెడ్డి, పిఆర్ఈఈ మల్లయ్య, ఏఈ రమేష్ నాయుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు,

## చక్రపూర్‌లో పనుల జాతర

# కార్యక్రమాన్ని ప్రారంభించిన స్పెషల్ ఆఫీసర్



పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించిన స్పెషల్ ఆఫీసర్

**మూసాపేట్, ఆగస్టు 22 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన పనుల జాతర కార్యక్రమాన్ని మండలంలోని చక్రాపూర్ గ్రామంలో పనుల జాతర రెండో విడత కార్యక్రమాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మండల ఎంపీవో చక్రపూర్ గ్రామ ప్రత్యేక అధికారి గ్రామ కార్యదర్శి కార్తీక్ మొక్కలు నాటి పనులను ప్రారంభించారు. గ్రామానికి చెందిన ఉప్పరి చిన్న మల్లయ్య ఆర్టికల్చర్ కింద దాదాపు రూ. 1 లక్ష 500 మామిడి మొక్కల కొరకు ప్రొసీడింగ్ కాపీ అందజేశారు. హరిజన్ చంద్రయ్యకు బర్రెల నిర్మాణ షెడ్డు పూర్తయినందున రూ. 63000ల చెక్కును రైతుకు గ్రామ నాయకుల సమక్షంలో అందజేశారు. అనంతరం కార్యక్రమాన్ని గ్రామ కార్యదర్శి గ్రామ పెద్దలతో కలిసి సమీక్ష ఏర్పాటు చేసుకొని ఎక్కడెక్కడ పనులు చేయాల్సింది గుర్తించి ఆ పని పూర్తి చేసే విధంగా అందరూ సహకారం ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గంటల లక్ష్మీ మ్నారాయణ, గురకొండ ఆంజనేయులు, గంటేల బ్రహ్మయ్య, గజ్జలి ఆంజనేయులు, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## చలో అసెంబ్లీ ముట్టడికి యత్నించిన

# బిజెపి నేతలను అరెస్ట్ చేసిన పోలీసులు

**కల్వకుర్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు శుక్రవారం చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి తరలుతున్న కల్వకుర్తి పట్టణానికి చెందిన బిజెపి నాయకులను ముందస్తుగా పోలీసులు హౌస్ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మొగిలి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని, ఈమధ్య కాలంలో జరిగిన హిందూ ఉత్సవాలలో అమాయకులైన యువకులు చనిపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత నిర్లక్ష్య వైఖరికి చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని తలపెట్టామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాలను పక్కన పెట్టి ప్రభుత్వ పరిపాలన పైన దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు అని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ నర్సింహ, బిజెపి నాయకులు కృష్ణగౌడ్, నీరుకంటి రాఘవేందర్ గౌడ్, సురేందర్ గౌడ్, నరేష్ గౌడ్, శ్రీధర్, బలరాం తదితరులు ఉన్నారు. అరెస్ట్ అయిన వారిని సొంత పూచీకత్తుపై పోలీసులు విడుదల చేశారు.

# పనుల జాతరలో బర్ల షెడ్డు ప్రారంభం



ఉప్పునుంతలలో పనుల జాతరలో బర్ల షెడ్డు ప్రారంభం

**ఉప్పునుంతల,ఆగస్టు 22 ప్రభాతవార్త :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మించుకున్న బర్ల షెడ్డు ను శుక్రవారం ప్రారంభించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతలలో పోతురాజు కాశన్న వ్యవసాయ పొలంలో పనుల జాతరలో భాగంగా మంజూరైన బర్ల షెడ్డు ను గ్రామపంచాయతీ వారి ఆదేశానుసారం నిర్మించుకున్న షెడ్డును ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.74 వేల వ్యయంతో షెడ్ నిర్మించినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్ వివరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేడమోని భాస్కర్, అంతటి శేఖర్ గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్ సుఖ జీవన్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య, షెడ్డు నిర్వాహకురాలు పోతురాజు వెంకటమ్మ ,పోతు రాజు కాశన్న ,లింగస్వామి, మేకల రామచంద్రయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతి



తాహాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన దృశ్యం

**దేవరకద్ర, ఆగస్టు 22 ప్రభాతవార్త:** గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు కౌకుంట్ల మండల పరిధిలోని వివిధ గ్రామాల సమస్యలను పరిష్కరించాలని తాహాసిల్దారు సుందర్ రాజ్, ఎంపీడీవో శివప్రసాద్ కు వినతి పత్రం సమర్పించిన కౌకుంట్ల మండల బిజెపి నాయకులు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు కౌకుంట్ల మండల ప్రజలకు, గర్భిణీ స్త్రీలకు, విద్యార్థులకు, గతుకుల రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా మారింది. చాలా చోట్ల ప్రజలకు ఇబ్బందులు తప్పలేదు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో చాలాచోట్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తాయి.ముఖ్యంగా రైతులకు సకాలంలో యూరియా అందించాలి. పంట నష్టపోయిన రైతులకు గుర్తించి ప్రభుత్వం నుంచి వెంటనే వారికి తక్షణ సహాయం కల్పించాలి. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు ఆర్ అండ్‌బి ద్వారా రోడ్డు సౌకర్యం కల్పించాలి. సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయలు బోనస్ అందించాలి .2 లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు చేయాలి. భూమిలేని రైతులకు సంవత్సరానికి రూ.2,000 కేటాయించాలని కౌకుంట్ల మండల తహసిల్దార్ సుందర్ రాజ్, ఎంపీడీవో శివప్రసాద్‌కు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, జిల్లా నాయకులు వినతి పత్రం అందజేశారు.

# వచ్చే స్థానిక సంస్థల్లో గులాబీ జెండా రెపరెపలాడాలి

**కెసిఆర్ పాలన రైతులకు స్వర్ణ యుగం**

**ఉప్పునుంతల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో**

**అచ్చంపేట ఇంఛార్జి మర్రి జనార్దన్ రెడ్డి**



ఉప్పునుంతలలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మర్రి జనార్దన్ రెడ్డి

**ఉప్పునుంతల, ఆగస్టు 22 ప్రభాతవార్త :** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరాలని బిఆర్ ఎస్ కార్యకర్తలు సైనికుల పనిచేయాలని, పార్టీకీ మీరు అండగా నిలవాలని, నేను మీకు తోడుంటానని కార్యకర్తల కు భరోసా కల్పించారు. శుక్రవారం బిఆర్ఎస్ మండల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కొత్త యశోద ఫంక్షన్ హాల్ లో మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే, అచ్చంపేట బి ఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి మర్రి జనార్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని త్వరలోనే కూల్చే రోజులు దగ్గర పడ్డాయని, ప్రజా పాలన పేరిట ప్రజలకు చెవిలో పువ్వు పెడుతున్నారని అన్నారు. రైతుల సమస్యల పరిష్కారించడం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు యూరియా కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అధికారంలోకి వచ్చిన రైతుల కష్టాలు తప్పవని ఆయన జోష్యం చెప్పారు. రైతుల గోస పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్తులో చరమగీతం పాడేందుకు కార్యకర్తలు సన్నద్ధం కావాలని ఆయన వారికి సూచించారు. మండలంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరడానికి కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యకర్తలకు భరోసా కల్పించేందుకే ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగిందని తాము మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మీ కష్టసుఖాలను తీర్చేందుకు నేను సిద్ధంగా ఉన్నానని మీరు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ కావాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని , ఎప్పుడు ఎన్నికలు వస్తాయి అని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పోకల మనోహర్, మున్సిపల్ మాజీ చైర్మనులు తులసి రాం, ఎడ్ల నరసింహ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కట్ట గోపాల్ రెడ్డి, బాలు నాయక్, శోభన్ రెడ్డి, సంబు భాస్కర్, వెంకటయ్య, మల్లయ్య, కృష్ణయ్య, సవేందర్ సింగ్, సంతోష్ రెడ్డి, లింగమయ్య, ఖాజా, సుల్తాన్, కొజ్జా సతీష్ రెడ్డి, అశోక్ రెడ్డి, కృష్ణయ్య, భగవంతు, ఎల్లయ్య యాదవ్, చిన్న జంగయ్య, బాలస్వామి అన్ని గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమృత్ పథకం పనులు తక్షణమే పూర్తి చేయాలి



ఆత్మకూరు పట్టణంలో నిర్మిస్తున్న అమృత్ పథకం మంచినీటి ట్యాంకును పరిశీలిస్తున్న బిజెపి నాయకులు

**ఆత్మకూర్ ఆగస్టు 22, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి మంచినీటి పథకానికి సంబంధించిన అమృత పథకం పనులను తక్షణమే పూర్తి చేసి ప్రజలకు మంచినీటి సరఫరా గావించాలని ఆత్మకూర్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్ బిజెపి జిల్లా నాయకులు ఆనంద్ తదితరులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో 17 కోట్ల 90 లక్షల నిధులతో చేపట్టిన అమృత్ పథకం మంచినీటి ట్యాంకు పనులు నత్తనడకన సాగుతున్నాయని వారు తీవ్రస్థాయిలో ఆరోపించారు. ప్రభుత్వం నిధులు కేటాయించి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ పథకం పనులు పూర్తి చేయడంలో ప్రభుత్వ అధికారులు నిరక్ష ్యంగా వ్యవ హరిస్తున్నారని తద్వారా పట్టణంలో మంచినీటి సమస్య తీవ్ర రూపం దాలుస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ పట్టణానికి కేంద్ర ప్రభుత్వం గడచిన రెండు సంవత్సరాల క్రితం అమృత పథకం ద్వారా రెండు ట్యాంకులను ఏర్పాటు చేసేందుకు నిధులు కేటాయించగా అందులో ఖానాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో మరియు ఆత్మకూరులోని బీసీ కాలనీలో నిర్మిస్తున్న మంచి రెడ్డి ట్యాంకు పనులను తక్షణమే పూర్తి చేసి మంచినీటి సరఫరా గావించేందుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు తక్షణమే లక్ష రూపాయల రుణ సౌకర్యం కల్పించి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. గత సంవత్సరం వర్షాలకు నేలకూలిన మట్టి ఇంటి నిర్మాణాల కోసం తక్షణ సాయం కింద 30 వేల రూపాయలు విడుదల చేస్తామని అధికారులు ప్రకటించినప్పటికీ నేటి వరకు కనీసం ఒక్కరికి కూడా లబ్ధి చేకూరకపోవడం ఎంతవరకు సమంజసమని వారు తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. ఇప్పటికైనా మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి తక్షణమే స్పందించి ఆత్మకూర్ పట్టణంలోని సమస్యల పరిష్కారానికి మరియు ఉమ్మడి మండలంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు న్యాయం చేసేందుకు చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో బిజెపి నాయకులు బాలకృష్ణ, మండల సూరి. దేవరపల్లి ఆంజనేయులు, ఎల్లన్న రాజు తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పెబ్బేరు రోడ్డు బాధితులకు వెంటనే న్యాయం చేయాలి

**బిజెపి ఆధ్వర్యంలో ధర్నా, కమిషనర్‌కు వినతిపత్రం**

**పెబ్బేరు, ఆగస్టు 22 ప్రభాతావార్త :** పెబ్బేరు పట్టణ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు కొంతకాలంగా నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని పనులు ఆలస్యంగా జరుగుటకు కారణాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయవలసిన అవసరం ఉందని రోడ్డు విస్తరణలో భాగంగా తమ ఇళ్ళను కోల్పోయిన బాధితులకు తగిన న్యాయం జరగాలని వారికి కొత్తగా నివాస స్థలాలు కేటాయిస్తూ, ఇళ్ల పట్టాలు వెంటనే అందజేయాలని పుర కమిషనర్‌కు తెలియజేశారు. సర్వీస్ రోడ్డుకు ప్రతిపాదనను పంపి త్వరగా రోడ్డు నిర్మాణం చేపట్టవలసిందిగా కోరుతున్నామన్నారు. డిమాండ్స్ రోడ్డు విస్తరణ పనులను వెంటనే పున: ప్రారంభించాలి. పట్టణంలోని వివిధ కాలనీలో వర్షాకాలం అయినప్పటికీ తాగునీటి సమస్య తీవ్రంగా వేధిస్తోంది ప్రతి కాలనీలో నిరంతరంగా తాగునీటి సరఫరా కల్పించాలి గతంలో వేసిన ఆర్ఓ ప్లాంట్లను బాగు చేసి ప్రజలకు శుద్ధ జలం అందజేయాలి.విషయాలను వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కావలి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జి, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు రాచలా పురుషోత్తం రెడ్డిగారు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌని హేమారెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు రంగస్వామి గౌడ్,మాజీ అధ్యక్షులు కంచె ఆంజనేయులు,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శులు సర్వేశ్వర్ గౌడ్, మోతె రాఘవేంద్ర, కార్తీక్ చారీ, సాయికృష్ణ, చందు బోయ, నర్సొజీ, బోలగారి రాజు, బలరాం తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**సమస్యల పరిష్కారానికై తహసిల్దార్ రాజుకు, ఎంపిడిఓ రవి నారాయణకు వినతి పత్రం అందజేత**



వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

**శ్రీరంగాపూర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** శ్రీరంగాపురం మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర బిజెపి పిలుపు మేరకు మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ నాయుడు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేయడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో నెలకొన్న సమస్యలపై తహసిల్దార్ రాజుకు పూర్తిగా వివరించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది వారు స్పందిస్తూ తన పరిధిలో ఉన్న వాటన్నిటిని కూడా తక్షణమే పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఎంపీడీవో రవి నారాయణను కలిసి ఉపాధి హామీ కూలీల డబ్బులు ఇంకా కొంతమందికి పడలేదని అడగగా బిల్లులు త్వరగా పడేలా చేస్తామని చెప్పడం జరిగింది కేంద్రం నుంచి వస్తున్న యూరియాను ప్రతి రైతుకు అందే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసిల కన్వీనర్ జిల్లా ఉపాధ్యక్షులు బాసెట్టి శ్రీనివాసులు, మండల ఇన్చార్జి జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు రాములు యాదవ్, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ జగదీశ్వర్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిట్టి రాజుల శివ, ఎల్ల స్వామి యాదవ్, బూత్ అధ్యక్షుడు రాజేష్, రాజశేఖర్, రాముడు, చరణ్ చరణ్ నాయుడు, మండల ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, శక్తి కేంద్ర ఇన్చార్జి భాస్కర్ నాయుడు, మండల కార్యదర్శి కావలి రాము తదితరులు పాల్గొనడం జరిగింది.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



దాసర్లపల్లిలో గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

**ఉప్పునుంతల,ఆగష్టు22 ప్రభాతవార్త:**అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పాలనా సాగిస్తున్నదని టీపీసీసీ ఉపాధ్యక్షుడు,నాగర్‌కర్నూల్ జిల్లాకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.20లక్షల వ్యయంతో దాసర్లపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేశారు. అదేవిధంగా కంసానిపల్లి, లత్తి పూర్, గువ్వ లోనిపల్లి గ్రామంలో ఒక్కొక్క భవనానికి 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్ వాడీ భవనాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డులు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం తెలంగాణ ప్రజలు గత పది సంవత్సరాల నుంచి ఎదురు చుశారని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల మీద దృష్టి సారిస్తున్నారని, అందుకే కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం రేషన్ కార్డు మీద దొడ్డు బియ్యం ఇచ్చిందని, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చాక పేద ప్రజలకు రేషన్ కార్డు మీద సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. నూతన లబ్ధి దారులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నామన్నారు. రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, రేషన్ కార్డు మంజూరైన వారికి వెంట వెంటనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నానని, ప్రజా సంక్షమమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్, అచ్చం పేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, ఎంపీడీఓ మోహన్ లాల్, మండల పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, మాజీ జడ్పీటీసీ అనంత ప్రతాప్ రెడ్డి, మామిళ్ళపల్లి ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, సూరం ప్రశాంత్ రెడ్డి (బిట్టు), పంచాయతి రాజు డిఇ చంద్రకళ, పిఆర్ ఏఈ మహేష్, మిషన్ భగీరథ ఏఈ సాయి, ఎస్సై వెంకట్ రెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ దమయంతి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బిపాసా, మాజీ సర్పంచి సీనియర్ న్యాయవాది,కర్నే లక్ష్మీనారాయణ, అన్ని గ్రామాల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేను సన్మానించిన ఐసిడిఎస్ అధికారులు మండలంలోని కంసానిపల్లి, లత్తిపూర్, గువ్వలోనిపల్లి గ్రామాలలో శంకుస్థాపన చేయడానికి ముఖ్య అతిథిగా హాజరైన అచ్చంపేట ఎమ్మెల్యే డా.కావడంతో ఐసిడిఎస్ అధికారులు ఆయనను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# ఎస్‌బిఐ జీవిత భీమా చెక్ అందజేత



ఎస్బిఐ పాలసీ ని అందజేస్తున్న డివిజనల్ సేల్స్ మేనేజర్

**జడ్చర్ల ఆగస్టు 22, ప్రభాత వార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం ఎల్లికల్ నగ్రామంలోని పుల్జలా ముత్యమయ్య వయస్సు 45 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం దారుడు అయితే అతను 2 సంత్సరాల క్రితం ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్సులో సరల్ స్వదన్ ప్లస్ 5000/రూపాయలతో పాలసీ తీసుకోవడం జరిగింది. దురదృష్టవశాత్తూ అతను ఇటీవల మరణించడంతో ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ శాఖ వారు నామినీకి మృతుడి భార్య అయినటువంటి పుల్జాల ఎల్లమ్మ గారికి డెత్ క్లేమ్ అమోంట్ 1,50,000/రూపాయలు ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో డివిజనల్ సేల్స్ మేనేజర్ వి దిలీప్ రెడ్డి ,సీనియర్ టెరిటరీ మేనేజర్ నవీన్ కుమార్ నిమ్మల,లైఫ్ మిత్ర వెల్జేర్ల చంద్రయ్య మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ అంబత్రయ త్రిశక్తి పీఠం పీఠాధిపతిని

# కలిసిన టంకరి శివప్రసాద్ యాదవ్



స్వామీజీని కలిసి ఆశీర్వాదం తీసుకుంటున్న టంకరి శివప్రసాద్

**మహబూబ్‌నగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త :** ఆధ్యాత్మిక పరిశోధకులు, శ్రీశ్రీశ్రీ అంబత్రయ త్రిశక్తి పీఠం పీఠాధిపతి,జాతీయ ఆధ్యాత్మిక గౌరవ అధ్యక్షులు 'డా.శ్రీ ఆదిత్య పరశ్రీ స్వామి"ని "తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం" రాష్ట్ర కార్యనిర్వాహక అధ్య క్షులు "డా.టంకరి శివప్రసాద్ యాదవ్" మర్యాద పూర్వకంగా కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు.

# గద్వాల కమిషనర్‌గా జానకిరామ్ సాగర్



**గద్వాలటౌన్,ఆగస్టు22, ప్రభాతవార్త:**గద్వాల్ మున్సిపల్ కార్యాలయ నూతన కమిషనర్‌గా ఎస్.వి జానకి రామ్ సాగర్ బాధ్యత లు చేపట్టారు. శుక్రవారం గద్వాల్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం జానకి రామ్ సాగర్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## గ్రామాల అభివృద్ధి చెందినప్పుడే

# దేశం అభివృద్ధి చెందుతుంది

**వడ్డేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** వడ్డేపల్లి మండలం వెంకటరామ్ నగర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి పనుల జాతర కార్యక్రమములో భాగంగా 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం భూమి పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మండలం ఎంపీడీవో ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయ ఆంజనేయులు, ఎల్లప్ప, నరసింహారెడ్డి, శంకర్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, తిప్పన్న, మదస్వామి, లింగన్న, కృష్ణ, శీను, రాము, శీను తదితరులు పాల్గొన్నారు.

## చురుకుగా కొనసాగుతున్న

# జులకల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు



సబ్‌స్టేషన్ పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

**వడ్డేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల పరిధిలోని జూలకల్లు గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వ పరిపాలనలో దశాబ్ద కాలంగా నిర్మాణమునకు నోచుకోని సబ్ స్టేషన్ పనులు తిరిగి ఈ ప్రభుత్వ కాలంలో నిర్మాణం జరుగుచున్నది. వాస్తవానికి దశాబ్ద కాలం క్రితం నిర్మాణం కావాల్సిన సబ్‌స్టేషన్ పనులు గత ప్రభుత్వ పట్టించుకోక పోగా ఈ ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న ప్రేమతో విద్యుత్తు సరఫరా రైతులకు ఎల్లవేళలా అందించుటకు ప్రభుత్వము కృత నిశ్చయంతో ఉందని నిర్మాణ పనులను చూస్తే అర్థమవుతుంది సబ్ స్టేషన్ నిర్మాణ పనులు చూసి గ్రామ ప్రజలు మా గ్రామంలో కరెంటు ఇబ్బందులు లేకుండా ఉంటుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సబ్‌స్టేషన్ అతి త్వరలో ప్రారంభించుటకు అధికారులు కృత నిశ్చయంతో ఉన్నట్టుగా కనిపిస్తోంది.

## ఎద్దు ఏడ్చిన ఎవసం.. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు

**మొదటి పేజీ తరువాయి భాగం..**

సమయంలో నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డిని అచ్చంపేట నియోజకవర్గం ఇన్‌చార్జిగా నియమించడంతో ఈ ప్రాంతంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులలో జోష్ పెరిగి పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న స్థానిక సమరంలో అచ్చంపేటనియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేసేందుకుసిద్ధంగా ఉన్నామని బహిర్భాటంగానే చెప్పుకుంటున్నారు. రాష్ట్రంలో రైతులకు సకాలంలో సరిపడా యూరియా అందకపోవడంతో రైతన్నలు యూరియా కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమైన పాలనకు నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన గాలికి వదిలేసి సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి విహార యాత్రలు చేస్తూ, గాలి మోటార్లలో నోట్ల మూటలు మోస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిదాదాపు 20 నెలలు అవుతుందని అధికారంలోకి రావడం కోసం అమలు కానీ హామీలుఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజాపాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన 6 గ్యారెంటీలను, 420 హామీలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ ముందుకు వెళ్ళాలని సూచించారు. రాబోయే రోజుల్లో మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థలఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీఅభ్యర్థులను గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోకల మనోహర్, అచ్చంపేట మండల పార్టీ అధ్యక్షులు పర్వతాలు, మాజీ మున్సిపల్ చైర్మన్లు తులసీరాం, ఎడ్ల నర్సింహ గౌడ్, అమీనుద్దిన్, అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## ఉపాధి కల్పనతో గ్రామీణాభివృద్ధి సాధ్యం

**మొదటి పేజీ తరువాయి భాగం..**

రోడ్లు గణనీయంగా అభివృద్ధి చెందాయన్నారు. తాము అధికారం చేపట్టిన వెంటనే తాటికొండ, హస్నాపూర్, మద్దిగట్ల గ్రామాలకు బీటీ రోడ్లకు శంకుస్థాపన చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో చాలా మటుకు రోడ్లకు పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రభాకర్ చారి, మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్, ఎంపీఓ శ్రీదేవిలతో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌కుమార్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు మందడి నర్సింహ్మారెడ్డిలతో పాటు మండల యువజన కాంగ్రెస్‌అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి, కాంగ్రెస్‌ఓబీసీ సెల్‌అధ్యక్షుడు జైదు శ్రీనివాసులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆగిరి రవి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరియా నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు మొల్గర నర్సింహులు, వడ్డెర సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులుతో పాటు నాయకులు, బోరింగ్ నర్సింహులు, గడ్డం ఎల్లప్ప, ఎర్రవాపు నర్సిహులు, రాంరెడ్డి, కిట్టురెడ్డి, మాసగౌడ్, తమన్నగౌడ్, టీవీ రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు. రెడ్డి, రవీందర్‌రెడ్డి, పవన్, శివరాములు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**మొదటి పేజీ తరువాయి భాగం..**

సంబంధిత కార్యదర్శిని సంప్రదించాలని. ఉపాధి హామీ పథకం కింద రోజుకు 300 చొప్పున వంద రోజుల పని దినాలను కల్పించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి కొత్తగా రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని, ఎవరు కూడా ఉపాధి కోసం వలసలు వెళ్ళవద్దని కోరారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ, గ్రామాలలో అన్ని సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరచుకోవడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాలలో అవసరమైన సిసి రోడ్లు, మురికి కాలువలు, ఇందిరమ్మ ఇండ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలకు కొత్తగా సిసి రోడ్లు, భూగర్భ జలాలు పెంపొందించే విధంగా ఇంకుడు గుంతలు, అన్ని గ్రామాలకు అవసరమైన పంట పొలాలకు బాటలు, మురుగు కాలువలకు నిర్మించడం జరుగుతుందన్నారు. త్వరలోనే గ్రామానికి రేషన్ డీలర్‌ను నియమించనున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో మంచి సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులకు సన్మానించారు. గ్రామంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకున్న లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఎంపీడీవోఉమాదేవి, పంచాయతీరాజ్ డిఈ కబీర్‌దాస్, ఏఈబషీర్, గ్రామ కార్యదర్శికవిత, మహిళా సంఘంఅధ్యక్షురాలు జ్యోతి, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

**అడ్డాకుల, ఆగస్టు 22 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో ఎమ్మెల్యే జి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రామచంద్ర పూర్ గుడిబండ శాఖపూర్ పొన్నకల్ రాచాలగ్రామాలకు చెందిన 14 మంది లబ్ధిదారులకు ఎన్ఆర్ఈజీఎస్ లో మంజూరైన రూ13,34,988/ రూపాయలను స్వయం ఉపాధి ద్వారా పశువుల పెంపకం సంబంధించిన షెడ్ యూనిట్లను, గొర్రెల పెంపకం సంబంధించిన యూనిట్లను, కోళ్ల పెంపకం యూనిట్లకు సంబంధించి ప్రొసీడింగ్స్‌లను సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణకాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి ఉపాధి కల్పన పల్లెల్లో మౌలిక వసతులు విస్తరణ లక్ష్యంగా పనుల జాతర కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. ప్రజలకు ఉపాధి కల్పనతో పాటు గ్రామీణ అభివృద్ధి బాటలో పనుల జాతర కీలక మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. ఈ పనుల జాతర పల్లెల్లో ఉపాధి అవకాశాలను పెంచడమే కాకుండా జల సంరక్షణ వ్యవసాయ అభివృద్ధి జీవన ప్రమాణాల పెరుగుదలకు దోహదం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపీడీవో మండల తహసిల్దార్ శేఖర్, జిల్లాకిషన్ సెల్ అధ్యక్షులు కందూరునాగిరెడ్డి, డిసిసి జిల్లా కార్యదర్శి గంగుల విజయ మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి, దశరథ రెడ్డి, వేగనాద్, మాజీప్రజా ప్రతినిధులు మండల అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై వరినాటు వేస్తూ నిరసన తెలిపిన బిజెపి నాయకులు

**నారాయణ పేట, ఆగస్టు 22 ప్రభాతవార్త :** నారాయణపేట మండల పరిధిలోని బొమ్మను పాడ్ నుండి బోయిల పల్లె వరకు వెంటనే బీటీ రోడ్డు పూర్తి చేయాలని కోరుతూ రోడ్డు పై వరినాట్లు వేసి నిరసన తెలిపారు. రోడ్డు బురదమయం అయిన కారణంగా నారాయణ పేటకు వెళ్ళే విద్యార్థులకు గర్భిణులకు ప్రజలు చాల ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే తాత్కాలికంగా మట్టి వేసి ప్రజలు రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆర్ అండ్ బి అధికారి రాములుకి ఫోన్ చేసి తెలియజేశారు. ఎమ్మెల్యే స్పందించి బీటీ రోడ్డున వెంటనే పూర్తి చేయాలని లేనిపక్షంలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగిందిఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిన్నప్ప యాదవ్, శాఖ ప్రవీణ్ రవి, చాకలి రామకృష్ణ, భాస్కర్ యాదవ్, పెంటప్ప, అబంగాపూర్ నర్సింలు, కావలి నరసింహులు, సంతోష్, చాకలి నవీన్, రాము, వడ్ల కిషోర్, సంఘ శేఖర్, సంఘ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లగడ్డ గ్రామస్తుల కోరిక తీర్చిన జిఎంఆర్

**మూసాపేట్, ఆగస్టు 22 ప్రభాతవార్త :** ముసాపేట మండలం జానంపేట జాతీయ రహదారి 44 నుండి తాళ్లగడ్డ గ్రామానికి వెళ్లే రహదారిపై రూ.1 కోటి 25 లక్షల నిధులతో నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జిని దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం జి.మధుసుదన్‌రెడ్డి మాట్లాడుతూ గత 40సంవత్సరాల నుంచి తాళ్లగడ్డ గ్రామస్తుల చాలా కష్టాలు పడ్డారని ఇంతకుముందున్న ప్రభుత్వాలు ఏవి తాళ్లగడ్డ గ్రామస్తుల దారి కష్టాలు పట్టించుకోలేదని ఇప్పుడు ప్రజా ప్రభుత్వం వచ్చినా వెంటనే ప్రజలకు ప్రతి ఒక్కరికి న్యాయం చేకూర్చేల కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మూసాపేట మండల అధ్యక్షులు జానంపేట యూత్ అధ్యక్షులు బోయ రవికుమార్, నక్క లక్ష్మణ్, రామన్ గౌడ్, తిరుపతయ్య గౌడ్, జానంపేట, తాళ్లగడ్డ గ్రామస్తులు పాల్గొని ఎమ్మెల్యేకు తమ స్థిరకాల కోరిక తీర్చినందుకు శుభాకాంక్షలు తెలిపారు.

## చిన్నవాగు వంతెన నిర్మాణ పనుల పరిశీలన

**లింగాల, ఆగస్టు 22 ప్రభాతవార్త:** అప్పాయిపల్లికి వెళ్ళే మార్గంలోని చిన్నవాగు వంతెన పనులు చేపట్టి పూర్తి చేస్తామని ఆర్‌అండ్‌బి డిఈ జలంధర్ అన్నారు. శుక్రవారం చిన్నవాగు ఆగిపోయిన నిర్మాణ పనులను రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు వాగు వంతెన పూర్తి కాకపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. ఈ వాగు వంతెన నిర్మాణానికి రూ. 82 లక్షల నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రస్తుతం అప్పాయిపల్లి, ఎంసీ తాండ, శ్రీరంగపూర్ గ్రామాలకు బస్సులు, ఆటో ద్విచక్ర వాహనాలకు రాకపోకలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాత్కాలికంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. త్వరలోనే చిన్నవాగు వంతెన నిర్మాణం పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మార్కెట్ డైరెక్టర్ ముక్తార్, పూజారి వెంకటయ్య, రవీందర్ నాయక్, శ్రీశైలం, రాజల్ యాదవ్, జనార్ధన్, రవీందర్, నిరంజన్, సురేష్, లక్ష్మణ్‌సాగర్, శ్రీను పాల్గొన్నారు.

## విద్యార్థులకు సులువైన పద్ధతిలో బోధించాలి

**లింగాల, ఆగస్టు 22 ప్రభాతవార్త:** విద్యార్థులకు సులువైన పద్ధతిలో బోధించాలని మండల విద్యాధికారి బషిర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఆవుసలికుంట ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదిలోని విద్యార్థుల సామర్థ్యాలను, పలు రకాల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎంఈఓ బషిర్ అహ్మద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయానికి వచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు.

## అంబా భవాని ఆలయంలో శ్రావణమాస పూజలు

**దామరగిద్ద, ఆగస్టు 22 ప్రభాతవార్త:** శ్రావణ శుక్రవారం సందర్భంగా దామరగిద్ద మండల కేంద్రంలోని అంబా భవాని ఆలయంలో వరలక్ష్మీ వ్రతం కార్యక్రమం నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆల కమిటీ సభ్యులతో పాటు మహిళలు భక్తులు ఉన్నారు.

## ఊరూర కొనసాగిన పనుల జాతర.. భూమి పూజ కార్యక్రమాలు

**ఇటిక్యాల ఆగస్టు 22, ప్రభాతవార్త:** ఉమ్మడి మండలంలోని 29 గ్రామపంచాయతీలలో శుక్రవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామ సభల ద్వారా తీర్మానించిన పనులు నిర్వహించేందుకుగాను పనుల జాతర కార్యక్రమంలో చేపట్టబోయే పనులకు భూమి పూజ కార్యక్రమం పండుగలా కొనసాగింది. అందులో భాగంగా కొత్త దేవరపల్లి గ్రామంలో 8లక్షలతో నిర్మించే అంగన్వాడి భవనానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు. పంచాయతీరాజ్ డి ఈ సలీం. ఎంపీడీవో మహమ్మద్ అజార్ మొహియుద్దీన్. కాంగ్రెస్ పార్టీ నాయకులు రుక్మానంద రెడ్డి లక్ష్మీనారాయణ. రాజ్ కుమార్. మెడికల్ మద్దిలేటి యాదవ్. సూర్యకాంతరెడ్డి. శ్రీనివాస్‌రెడ్డి భూమిపూజ చేశారు.

● నక్కలపల్లి గ్రామపంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 20లక్షల రూపాయలతో నిర్మించే గ్రామ పంచాయతీ భవననిర్మాణానికి గ్రంథాలయ సంస్థచైర్మన్ నీలి శ్రీనివాసులు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రుక్మానందరెడ్డి. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు జైపాల్ రెడ్డి.మెడికల్ మద్దిలేటి యాదవ్. మండల యూత్ కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు రాజ్ కుమార్. స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి రేణుక గ్రామ ప్రజలతో కలిసి భూమి పూజ చేశారు. ఇటిక్యాల మండల కేంద్రంలో వంద రోజుల పనిదినాలు పూర్తిచేసుకుని అలాగే గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులను గుర్తించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రుక్మానందరెడ్డి. జిల్లా కార్యదర్శి రామచంద్రారెడ్డి. శాంతన్న.రాజు.విజయ్. పంచాయతీ కార్యదర్శి రమేష్ తదితరులు వారిని సన్మానించారు.

● సాతర్ల గ్రామంలో 20 లక్షలతో నిర్మించే కొత్త గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి పంచాయతీ కార్యదర్శి నిరేశ్ బాబు గ్రామ స్తులతో కలిసి భూమి పూజ చేశారు. ఎర్రవల్లి మండలంలోని పుట్టాన్ దొడ్డి గ్రామంలో పనుల జాతర కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్. నర్సిరెడ్డి పాల్గొన్నారు.



నక్కలపల్లిలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, పార్టీ నాయకులు

● పుటాన్ దొడ్డి గ్రామంలోని ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పనులు పూర్తి చేసుకున్న కూలీలను గుర్తించి గ్రామ పారిశుద్ధ కార్మికులను గుర్తించి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా బీచుపల్లి. తిమ్మాపురం గ్రామాలకు 20 లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు నిధులు మంజూరు కాగా భూమి పూజచేశారు. మరియు కారపాకుల, తిమ్మాపురం గ్రామాలలో 8 లక్షలతో నిర్మించే అంగన్వాడి భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఎర్రవల్లిలో ఇంకుడు గుంత నిర్మాణానికి ఎంపీడీవో అబ్దుల్ సయ్యద్‌ఖాన్. పంచాయతీ కార్యదర్శి రంగన్న. మాజీ సర్పంచ్ జోగుల రవి తదితరులు కలిసి భూమి పూజ చేశారు. ఎర్రవల్లి గ్రామపంచాయతీకి సంబంధించి ఉపాధి పనిలో వంద రోజులు పూర్తి చేసుకున్న కూలీలు మరియు పంచాయతీ పారిశుద్ధ కార్మికులను శాలువా పూలమాలతో ఘనంగా వారు సన్మానించారు. పనుల జాతర కార్యక్రమాలలో భాగంగా 2025 -2026 వ సంవత్సరానికి సంబంధించి ఈ ఏడాదిలో చేపట్టబోయే పనులకు సంబంధించి గ్రామ పంచాయతీలలో గ్రామసభల ద్వారా పనులను నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచాయతీరాజ్ డి. ఈ. సలీం. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు. అల్లా బకాష్. రంగారెడ్డి. యువరాజు. బ్రహ్మేశ్వర నాయుడు పాల్గొన్నారు.

## ఇది దవాఖానా నా..?

**మొదటి పేజీ తరువాయి భాగం..**

తీసుకోవాలని ఆదేశించారు. ఓ.పి. రిజిస్టర్ ను పరిశీలించారు . ఇప్పటివరకు ఎంతమంది ఓ.పి.నమోదు అయ్యారు? 64 మంది ఓ.పి.నమోదుచేసుకున్నట్లు మెడికల్ ఆఫీసర్ వివరించారు. డెంగ్యూ కేసుల గురించి కలెక్టర్ ఆరా తీశారు. జులై నెలలో 5డెంగ్యూ కేసులు నమోదు జరిగినట్లు, ఆగస్టు నెలలో ఎటువంటి కేసులు లేవని తెలిపారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ప్రగతి గురించి పంచాయతీ కార్యదర్శిని వివరాలు అడిగి తెలుసుకున్నారు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల కింద 64 ఇండ్లు మంజూరు అయినట్లు తెలిపారు. వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట ఎం.పి.డి.ఓ విజయ్ కుమార్, మండల అధికారులు ఉన్నారు.

**పనుల జాతరకు శ్రీకారం:** జడ్చర్ల మండలం పోచమ్మ గడ్డ తండాలో పాల్గొన్న కలెక్టర్ విజయేంద్ర బోయి పల్లెల ప్రగతికి, ప్రజల జీవనోపాధి మెరుగుపర్చేందుకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా పల్లెల్లో రెండో విడత ఖపనుల జాతర కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. శుక్రవారం జడ్చర్ల మండలం పోచమ్మ గడ్డ తండాలో పనుల జాతర -2025లో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా వివిధ పనులకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి భూమిపూజ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఉపాధిహామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల ద్వారా చేపట్ట బోయే కొత్త పనులను, గత సంవత్సరం చేపట్టి పూర్తి చేసిన పనులను ఏకకాలంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం పనుల జాతర- 2025 కార్యక్రమానికి శుక్రవారం శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. జడ్చర్ల మండలం పోచమ్మ గడ్డ తండాలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ దగ్గర మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన కమ్యూనిటీ సోక్‌పిట్‌కు, పాప్యా నాయక్, ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతకు కలెక్టర్ భూమి చేసి పనులు ప్రారంభించారు. ఉద్యాన మొక్కల ప్లాంటేషన్‌లో భాగంగా సీత్యా మహిళా పొలం గట్టు మీద పొలంలో గట్టుమీద 60కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరంపారిశుద్ధ్య కార్మికులలో బెస్ట్ వర్కర్‌గా నేనావత్ శంకర్‌ను., ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పూర్తి చేసుకున్న నేనావత్ గోపాల్ ను కలెక్టర్ సన్మానించారు. పనులు ప్రారంభం చేయడానికిలబ్ధిదారులు పండ్ల తోటల కిందబాబ్యానాయక్.. మామిడి పండ్ల తోటలు, గోపాల్, కొబ్బరి మొక్కలు, ఇంకుడు గుంత సాయి కుమార్, భీచ్య..లకు కలెక్టర్‌వర్క్ ఆర్డర్స్ అందించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ విజయ కుమార్, సరోజ, ప్రత్యేక అధికారి శోభారాణి, విజయభాస్కర్, కృష్ణయ్య, శిరీష ఆనందం, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణి యజ్ఞ పూర్ణాహుతి కార్యక్రమం



పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

**మక్తల్ టౌన్, ఆగస్టు22 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలోని ఆర్య సమాజ్ దయానంద విద్యా మందిర్ ఉన్నత పాఠశాలలో ద్విదివసియ శ్రావణి వేద ప్రచార కార్యక్రమంలో భాగంగా వేదప్రచార శ్రావణి జ్ఞాన యజ్ఞాన్ని పుణ్య దంపతులచే ప్రారంభించడం జరిగింది. ఇట్టి వేద ప్రచార శ్రావణి జ్ఞాన యజ్ఞంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని యజ్ఞ పూజలు భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రామ్ చరణ్ పండిత్ జీ ఆధ్వర్యంలో వందమంది పుణ్య దంపతులు, పాఠశాల నిర్వాహకులు ఉపాధ్యాయులచే పూర్ణాహుతి కార్యక్రమం అత్యంత వైభవంగా కొనసాగింది. శ్రావణి జ్ఞాన యజ్ఞం పూర్ణాహుతి కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.జయచంద్ర మోహన్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటువారికి ప్రకృతిని ఎలా కాపాడుకోవాలన్న విధి విధానాలపై ధార్మిక నైతిక విలువలు పెంపొందించేందుకు యజ్ఞాలు నిర్వహించి చిన్నారి విద్యార్థినీ విద్యార్థుల మేధస్సును మెరుగుపరిచే విధంగా కృషి చేస్తున్న పాఠశాలలు ఏవైనా ఉన్నాయి అంటే అవి దయానంద విద్య మందిరాలే అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు శివ శరణప్ప, మండల విద్యా శాఖ అధికారి అనిల్ కుమార్ గౌడ్, దయానంద విద్యామందిర్ పాఠశాల నిర్వాహకులు కర్నిస్వామి, డా. శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రసన్న బలరాం రెడ్డి, కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షులు కావలి వెంకటేష్, డా. శ్రీరామ్, దేవరింటి నరసింహారెడ్డి, పండిత్ జి.రామ్ చరణ్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు సత్యాంజనేయులు, పాఠశాల ప్రధాన ఆచార్యురాలు కర్నిలక్ష్మి, సుకన్యశేఖర్, కట్ట వెంకటేష్, ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యాయులు కునాల్, శ్రీలత, సంధ్యా, శిల్ప, నాగవేణి, భాగ్య, అగస్త్య, ప్రదీప్, పుణ్య దంపతులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ

**నర్వ, ఆగస్టు 22 ప్రభాతవార్త:** నర్వ మండల కేంద్రంలో గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం నూతన భవన నిర్మాణ పనులకు మండల స్పెషల్ ఆఫీసర్, ఈఈ హీర్యా నాయక్, డిఈ ఉపేందర్ రెడ్డి, నర్వ గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నయ్య సాగర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం నిర్మాణానికి అడిగిన వెంటనే రూ.12 లక్షల నిధులు స్పందించి అంగన్‌వాడీ భవన నిర్మాణానికి మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డెయిరి అభివృద్ధి, క్రీడా, యువజనశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ అఖిల రెడ్డి, ఏఈ ప్రవీణ్, గ్రామ సెక్రెటరీ బుచ్చారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలీస్ జగన్మోహన్ రెడ్డి, మాదిరెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, నర్వ మండల వైస్ ప్రెసిడెంట్ శరణప్ప, జగదీశ్వర్ రెడ్డి, నర్వ టౌన్ అధ్యక్షులు సద్దలి ఆంజనేయ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు అశోక్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ అయ్యన్న, మాజీ ఉపసర్పంచ్ వైనరసింహారెడ్డి, మాసన్నగౌడ్, పి. వెంకట్రామిరెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి ఫజల్, కె.బాలస్వామి, డీలర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న దృశ్యం

## సామాజిక ఇంకుడు గుంతలు ప్రారంభం

**నారాయణ పేట, ఆగస్టు 22 ప్రభాతవార్త:** నారాయణపేట మండలపరిధిలోని కోటకొండ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృష్టాత్మకంగా ప్రారంభిస్తున్న పనుల జాతర మరియు సామాజిక ఇంకుడు గుంతల కార్యక్రమాన్ని కోటకొండ ప్రత్యేక అధికారి రాములు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించి ప్రారంభించారు. గ్రామంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో ఇంకుడు గుంతను ప్రారంభించారు. ప్రత్యేక అధికారి రాములు గ్రామ కార్యదర్శి చాణిక్య రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ డి కృష్ణయ్య. కోటకొండ మాజీ ఉపసర్పంచ్ నర్సిరెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభంజన్ రావు, సి.మల్లేష్. పిహెచ్‌సి సూపర్‌వైజర్ సరస్వతి నరసింహ అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

పారాయణం, రామాయణ, భగవత్‌గీతలపైన ధార్మిక ప్రవచనాలు నిర్వహించాలన్నారు. గణేష్ మండపం దగ్గర, నిర్వాహకులు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా భక్తి గీతాలను మాత్రమే పెట్టేలా చూసుకోవాలి అని ఆయన చెప్పారు. నిమజ్జనం రోజు వీలైనంత త్వరగా గడియారం చౌరస్తా వద్దకు ఊరేగింపు గా రావాలన్నారు. ఉత్సవాలుజరుపుకోవడం ఎంత ముఖ్యమో వినాయక నిమజ్జనం అనంతరం క్షేమంగా ఇంటికి చేరడం ముఖ్యమే అన్నారు. జిలా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ఉపాధయక్షులు చంద్రకుమార్‌గౌడ్ మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, వినాయక ఉత్సవాల అధ్యక్షులు కార్యదర్శులు మద్ది యాదిరెడ్డి, బాలయ్య, లక్ష్మణ్, విష్ణున్, చంద్రయ్య, అంజయ్య, సత్యం, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మెట్టు కాడి ప్రభాకర్, బండేకర్ విశ్వనాథ్ పాల్గొన్నారు.

## స్టార్ట్ కెమెరా.. యాక్షన్..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

కొట్టి చిత్ర షూటింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాలో, ముఖ్యంగా జడ్చర్లలో ప్రతిభగల కళాకారులకు కొదవలేదనీ, ఎంతోమంది సరైన అవకాశాల కొరకు ఎదురు చూస్తున్నారని అన్నారు. బాదేపల్లి రంగనాయకస్వామి దేవాలయంలో "అవంతిక 2" సినిమా స్క్రిప్ట్ పూజ, మొదటి క్లాప్ కార్యక్రమం ఏర్పాటు చేసిన చిత్ర యూనిట్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్చర్ల పరిసరాల్లో సినిమా షూటింగ్ కు ఉపయోగపడే ప్రదేశాలు చాలా ఉన్నాయన్నారు. అవంతిక 2 చిత్ర బృందం గతంలో కూడా జడ్చర్లలో చిత్రీకరణ జరపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సినిమా హీరో, దర్శకులు శ్రీరాజ్ భల్లా మాట్లాడుతూ గతంలోని సినిమాలను ఆదరించినట్టే ఈ సినిమాను కూడా ఆదరించాలనీ, జడ్చర్ల ప్రజల ప్రేమాభిమానాలు మరచిపోలేనివి అన్నారు. కామెడీ, హర్రర్ జోనర్‌లో రూపొందుతున్న ఈ సినిమా సూపర్ హిట్ కావాలని ఆకాంక్షించారు. హీరోయిన్ గీతాంజలి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రేక్షకులనూ ఆదరించేలా ఈ సినిమా ఉంటుందని తెలిపారు. ఈ సినిమా క్రియేటివ్ డైరెక్టర్, జడ్చర్ల వాస్తవ్యుడు ఫణిరాజ్ గౌడ్ మాట్లాడుతూ జడ్చర్ల కళాకారులను ప్రోత్సహించడానికి త్వరలోనే ఆడిషన్స్ నిర్వహించి నటినటులనుఎంపిక చేసుకుని తమ సినిమాలో అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నటి అనురాధా చౌదరి, ఫోటోగ్రాఫర్ రమేష్, మ్యూజిక్ డైరెక్టర్ రవి వర్మ, యాక్టర్ దేవరాజ్, కార్తికేయ, చక్రవర్తుల రమణాచార్యులు, దేవాలయ అధ్యక్షులు కాల్వ రాంరెడ్డి, కాల్వరాధిక తదితరులు పాల్గొన్నారు.

## మహిళ దాడిలో వృద్ధుడి మృతి





సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ, సీఐ, ఎస్ఐ మృతి చెందిన రాములు (ఫైల్)

**ఊర్కొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మతిస్థిమితం సరిగ్గా లేని వివాహిత మహిళా దాడి చేసిన ఘటనలో వృద్ధుడు మృతి చెందిన సంఘటన ఊర్కొండ మండలం రాంరెడ్డిపల్లి గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు కథనం మేరకు...రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జమ్ముల లక్ష్మి దేవమ్మకు హైదరాబాద్‌కు చెందిన వ్యక్తికిచ్చి వివాహం చేశారు. లక్ష్మికి ఇద్దరు కుమారులు, భర్త ఉన్నారు. మతిస్థిమితం సరిగా లేకపోవడంతో భర్త 7,8 సంవత్సరాల క్రితం వదిలిపెట్టడంతో లక్ష్మి తల్లిగారిఊరైన రాంరెడ్డిపల్లికి వచ్చిజీవనం కొనసాగిస్తున్నది. గురువారం రాత్రి గ్రామానికి చెందిన గుర్రంపల్లి రాములు (65) గ్రామ వీఆర్ఎగా పనిచేస్తున్నాడు. గ్రామంలోని ఓ కిరాణం షాపు వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో మతి స్థిమితం సరిగ్గాలేని లక్ష్మి ఇంటి ముందు నుంచి వెళ్తుండగా సదరు మహిళ మాటలు కలిపి పక్కనున్న కట్టే తలపై బలంగా కొట్టింది. రాములు ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పేర్కొన్నారు. మృతుడి కుమారుడు కృష్ణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణదేవ పేర్కొన్నారు. అనంతరం నిందితురాలిని అదుపులో తీసుకొని విచారిస్తున్నట్లు ఎస్పై పేర్కొన్నారు. శుక్రవారం రోజు ఘటనా స్థలానికి కల్వకుర్తి డిఎస్పి వెంకటరెడ్డి, సీఐ నాగార్జునలు చేరుకొని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

### భూమితగాదాల విషయంలో

## అన్నపై తమ్ముడు దాడి

■ **కేసు నమోదు చేసిన పోలీసులు**

**ఖిల్లాగణపురం ఆగస్టు22, ప్రభాతవార్త:** భూమి తగాదాల విషయంలో అన్నపై అన్నదమ్ములు దాడి చేసి తీవ్రంగా కొట్టిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. బాధితులు మూడవత్ గౌడియా శుక్రవారం మండల కేంద్రంలోని పాత్రికేయుల భవనంలో ఆయన తన భార్యతో కలిసి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం తన తమ్ముడు రవినాయక్‌తో భూమి తగాదా ఉందని గతంలో తనపై పలుమార్లు దాడి చేసికొట్టారని ఈ విషయం పోలీస్ స్టేషన్లో గతంలో ఎస్పీకి సైతం ఫిర్యాదు చేశామని అప్పుడు టిఆర్ఎస్ పార్టీలో ఉన్న తన తమ్ముడు కేసులు నమోదు కాకుండా చూసుకున్నాడని మళ్లీ ఇప్పుడు అధికార పార్టీ నాయకుడిగా చలామణి అవుతూ తన కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని బుధవారం ఉదయం వసురం తాండ గ్రామపంచాయతీ పరిధిలోని తను నివాసం ఉండే సూర్య తండాలో తనఇంటి పైకి వచ్చి కొట్టారని మండల కేంద్రానికి వస్తుండగా స్థానిక పిల్లి వాగు సమీపంలో తనను కారులో ఎక్కించుకొని నల్లగట్లకు సమీపంలో ఉన్న తమ పొలం దగ్గరికి తీసుకువెళ్లి తనపై దాడి చేసి బెదిరింపులకు గురి చేశారని తనకు సహకరిస్తున్న వారి పేర్లు చెప్పాలని లేదంటే చంపుతామని బెదిరింపులకు గురి చేశారని అనంతరం తన సెల్ ఫోను లాక్కుని వదిలి పెట్టారని ఈ విషయమే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని చెప్పారు. తండాకు వస్తే చంపుతామని బెదిరించడంతో గత రెండు రోజులుగా తను తన భార్య రోడ్డు మీద తండాలో తమ బంధువు ఇంట్లో తలదాచుకుంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమపై దాడి చేసిన రవినాయక్ తో పాటు తన అన్న శంకర్ ఆయన కుమారుడైన శీను మరో ఇద్దరిపై ఫిర్యాదు చేశామని వారిపై కేసు నమోదు చేసి వారి బారి నుండి తమకు రక్షణ కల్పించాలని వేడుకున్నారు. ఈ విషయమై స్థానిక ఎస్సై నరేష్ను వివరణ కోరగా గౌడనాయకపై దాడి చేసిన మాట వాస్తవమేనని బాధితుడుగౌడా నాయక్ ఒకఎకరా పొలం రవి నాయక్ వాళ్ళ బంధువులకు తొమ్మిది లక్షల రూపాయలు తీసు కొని అమ్మినాడని పట్టా చేయించలేదనిఅప్పటినుండి ఇరువురి మధ్యన వివాదం కొనసాగుతున్నట్లు తెలిసిందన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకుకేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. బాధితుడు కోరితే అతనికి రక్షణ కల్పిస్తామని చెప్పారు.

## అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టిన లారీ

**కల్వకుర్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలోని జడ్చర్ల-దేవరకొండ ప్రధాన రహదారిపై మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి పెట్రోల్‌బంక్ సమీపంలో శుక్రవారం దేవరకొండ నుంచి జడ్చర్ల వైపు లోడ్‌తో వెళ్తున్న లారీ అదుపు తప్పి రోడ్డు డివైడం ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎవ్వరికి ఎలాంటి గాయాలు కాలేదు. జాతీయ రహదారిపై లారీ డివైడర్‌ను ఢీకొనడంతో కొద్ది సేపువాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ సమస్యను తొలగించి డివైడర్‌ను ఢీకొన్న లారీని పక్కకు తొలగించారు.

## కుటుంబ కలహాలే కారణమా..?

### జడ్చర్లలో ఉపాధ్యాయురాలు ఆత్మహత్య



ఉపాధ్యాయురాలు పూర్ణ (ఫైల్)

**జడ్చర్ల ఆగస్టు22 ప్రభాతవార్త:** జడ్చర్ల పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో నివాసం అంటున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మూడావత్ పూర్ణ ఆత్మహత్యకు పాల్పడింది. శుక్రవారం ఉదయం ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. మండలంలోని నసరుల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న పూర్ణ భర్త కూడా ప్రభుత్వ ఉపాధ్యాయుడు. వారికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. అయితే ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. కుటుంబ కలహాల వల్లే ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ఒకే ఇంట్లో భార్య భర్తలు ఇద్దరు ఉపాధ్యాయులుగా ఉండి ఇలాంటి చర్యకు పూనుకోవడంతో జడ్చర్లలో చర్చనీయాంశం అయింది.

## పనుల జాతర కార్యక్రమం

**దామరగిద్ద, ఆగస్టు 22 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల పరిధిలోని అశన్‌పల్లి గ్రామంలో జరిగిన పనుల జాతర కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పాల్గొన్నారు. ఆశన్‌పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ నిర్వహించారు. దామరగిద్ద మండల కేంద్రంలో ఎంపీడీఓ సాయి లక్ష్మి పనులజాతర కార్యక్రమంలో పాల్గొని కొళ్ళఫారంకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల్ స్పెషల్ ఆఫీసర్, ఏపీఓ, జీపీ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి, మండల కాంగ్రెస్ నాయకులు ఖాజా మియా, బర్ల ఆనందు, వెంకట్రామిరెడ్డి, జీకేవెంకటప్ప ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

